TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణ నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 8 | గురువారం 30 ఏప్రిల్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

## మే 4న ఐదు రాష్ట్రాల్లో

# గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం



ఫోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు

ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు

ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటు న్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటు న్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనా లని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించను ందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హోర్డోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెం గాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు.

వార్త 2లో



## తెలంగాణ పదో తరగతి

# ఫలితాల విడుదల

హైదరాబాద్,

తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధిం చగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందా రు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ూాజ =జుూఖుూూ అని టైప్ చేసి హాల్ టికెట్ నంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు.



## ఏఐతో మన ఉనికికే ముప్పు పొంచి ఉంది.. ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు.

2



## ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు లాభమేనా..

అతిపెద్ద చమురు ఉత్పత్తి కూటమి అయిన ఒపెక్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బయటకు రాబోతోంది. మే 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతున్నట్టు యూఏఈ ప్రకటించింది.

## టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం

# హాస్యాస్పదం: కోమటిరెడ్డి



టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు.

వార్త 2లో

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా

# అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారు

దేశం మొత్తం ఆయనవైపు చూస్తోంది

బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోంది

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయం

పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



వార్త 2లో



2

## హయత్‌నగర్‌లో ఉద్రిక్తత... అక్రమ కట్టడాలు కూల్చివేత



2

## మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు: కోదండరాం

## గత ప్రభుత్వంలో తప్పులు

# జరగలేదని అనడం లేదు: కెటిఆర్

హైదరాబాద్:

దెబ్బమీద దెబ్బ తగిలితే పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం రావడం సహజమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతుల గురించి సిఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌లు, డైలాగ్‌లు మాత్రమే ఇస్తున్నారని అన్నారు. రైతుల మీద ప్రేమ ఉంటే 'రైతు భరోసా'ను వాయిదాలుగా ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు.



# ఏఐతో మన ఉనికికే ముప్పు పొంచి ఉంది.. ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు. లాభాపేక్ష రహితంగా ఉంటామంటూ సంస్థ ఏర్పాటైన తొలినాళ్లల్లో తనకు ఇచ్చిన మాటను తప్పారని ఆరోపించారు. సంస్థ ప్రస్తుతం ధనార్జనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు. లాభాలే లక్ష్యంగా ఏఐ సంస్థలు ఉండకూడదనే ఉద్దేశంతోనే తాను ఓపెన్ ఏఐ ఏర్పాటుకు సహకరించానని మస్క్ చెప్పుకొచ్చారు. ఏఐ విషయంలో గూగుల్‌కు పోటీగా ఒక లాభాపేక్ష రహిత సంస్థ ఉండాలని భావించి తాను శామ్ ఆల్ట్‌మన్‌తో (ఓపెన్ ఏఐ ప్రస్తుత సీఈఓ) చేతులు కలిపానని అన్నారు. 'కావాలనుకుంటే నేనే ఒక కార్పొరెట్ ఏఐ సంస్థను ఏర్పాటు చేసి ఉండే వాడిని. కానీ నేను అలా చేయదలుచుకోలేదు. వాస్తవానికి చిన్న స్థాయిలో ఫర్–ప్రాఫిట్ సంస్థ ఏర్పాటుకు వ్యతిరేకమేమీ కాదు. కానీ తోక కుక్కను ఊపే స్థాయిలో పరిస్థితి దిగజారకూడదు. లాభాపేక్ష ఉన్న సంస్థగా ఓపెన్ ఏఐ మారడమంటే నా పెట్టుబడులను తప్పుదారి పట్టించినట్టే. టర్మినేటర్ సినిమాల్లోలా ఏఐ వల్ల మానవాళి భవిష్యత్తు చీకటి కాకూడదు. ఆశాజనక మార్గంలో మనం ముందుకు వెళ్లాలి' అని మస్క్ చెప్పుకొచ్చారు. ఏఐ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని మస్క్ అన్నారు. మరికొన్నేళ్లల్లో మానవ మేధను కృత్రిమే మేధ అధిగమిస్తుందని కూడా చెప్పారు. ఏఐ విషయంలో తాను ఆందోళనతో ఉన్నానని, ఈ భయాలు తనకు ఎప్పటి నుంచో ఉన్నాయని తెలిపారు. 2015లో గూగుల్ వ్యవస్థాపకులు లారీ పేజ్‌తో ఒక చర్చా కార్యక్రమంలో మస్క్ పాల్గొన్నారు. ఏఐ భవితవ్యంపై పేజ్ అభిప్రాయాలతో మస్క్ చర్చ సందర్భంగా విభేదించారు. ఏఐతో మానవాళి అంతమైపోతుందని కూడా హెచ్చరించారు. అయితే మస్క్ వాదనలను పేజ్ కొట్టిపారేశారు. కృత్రిమ మేధపై మస్క్ అనవసర అనుమానాలు పెంచుకున్నారని అభిప్రాయపడ్డారు. అయితే, 2015 నాటి చర్చే తనకు లాభాపేక్ష రహిత ఏఐ సంస్థను నెలకొల్పాలన్న ఆలోచనను కలిగించిందని కూడా మస్క్ తాజాగా కోర్టు విచారణలో చెప్పారు. మస్క్, శామ్ ఆల్ట్‌మన్, మరికొందరు కలిసి 2015లో ఓపెన్ ఏఐని లాభాపేక్ష రహిత సంస్థగా ఏర్పాటు చేశారు. అయితే, 2018లో మస్క్ సంస్థ బోర్డు నుంచి తప్పుకున్నారు. ఆ తరువాత ఏఐపై పరిశోధన కోసం పెట్టుబడులను ఆకర్షించేందుకు ఓపెన్ ఏఐ 2019లో ఒక అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది. ఇందులోని పెట్టుబడులపై వచ్చే లాభాలపై పరిమితి విధించింది. పరిమితికి మించిన లాభాలన్నీ లాభాపేక్ష రహిత మాతృసంస్థకు చెందుతాయని పేర్కొంది. అయితే, ఈ మార్పులపై సందేహాలను వ్యక్తం చేస్తూ మస్క్ కోర్టుకెక్కారు.

# మే 4న ఐదు రాష్ట్రాల్లో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తాం

## పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు

## ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు

## ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతం

## ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

హర్దోయి: అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు



రాష్ట్రాలలో బీజేపీ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హార్డోయిలో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను' అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివృద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు.

# ఒపెక్ నుంచి యూఏఈ ఔట్.. భారత్‌కు లాభమేనా..

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

అతిపెద్ద చమురు ఉత్పత్తి కూటమి అయిన ఒపెక్ నుంచి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బయటకు రాబోతోంది. మే 1వ తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రాబోతున్నట్టు యూఏఈ ప్రకటించింది. ఒపెక్ నుంచి బయటకు రావాలనే యూఏఈ నిర్ణయం వల్ల చమురు ఉత్పత్తుల్లో, ధరల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. యూఏఈ నిర్ణయం వల్ల భారతదేశం బాగా లాభపడబోతున్నట్టు నిపుణులు అంచనా వేస్తున్నారు. భారతదేశం ముడి చమురు కోసం పూర్తిగా దిగుమతుల పైనే ఆధారపడుతుంది. ఇంధన భద్రత, చమురు ధరలను నియంత్రించడం కోసం ఉత్పత్తిని పెంచాలని చాలా కాలంగా ఒపెక్ దేశాలను భారత్ కోరుతోంది. అయితే సౌదీ నేతృత్వంలోని ఒపెక్ అందుకు సానుకూలంగా స్పందించడం లేదు. అయితే ఒపెక్ నుంచి స్వేచ్ఛ లభించడంతో యూఏఈ ఇకపై చమురును భారీగా ఉత్పత్తి చేయగలుగుతుంది . ప్రస్తుతం భారత ముడి చమురు అవసరాల్లో దాదాపు పది శాతం యూఏఈ నుంచి దిగుమతి అవుతున్నాయి. ఒపెక్ నియంత్రణ లేకపోడంతో భవిష్యత్తులో యూఏఈ నుంచి భారత్‌కు దిగుమతులు భారీగా పెరగవచ్చు. దీని వల్ల చమురు ధరలు తగ్గుతాయి. సరఫరా మెరుగుపడుతుంది. గల్ఫ్ దేశాలన్నింటిలోనూ యూఏఈతోనే భారత్‌కు స్నేహబంధం ఎక్కువ. భారత్‌లో యూఏఈ భారీగా పెట్టుబడులు కూడా పెట్టింది. కాబట్టి యూఏఈ నుంచి చమురు దిగుమతులు భవిష్యత్తులో భారీగా పెరిగే అవకాశాలు కనబడుతు న్నాయి. ఒపెక్ నుంచి యూఏఈ వైదొలగడం వల్ల పడే ప్రభావం ప్రస్తుతానికి పెద్దగా ఉండదు . హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత పూర్తి స్పష్టత వస్తుంది. హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకున్న తర్వాత ప్రపంచ సరఫరాలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయి. ఒపెక్ నియంత్రణ లేకపోవడం వల్ల యూఏఈ భారీగా చమురు ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో చమురు ధరలు భారీగా దిగి వచ్చే అవకాశం ఉంటుంది.

# ఎన్నికలు ఎప్పుడు జరిగినా అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సే

## ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారు

## దేశం మొత్తం ఆయనవైపు చూస్తోంది

## బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోంది

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయం

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

నిజామాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమూనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# పశ్చిమబెంగాల్ ఎన్నికలు.. ఒంటిగంట వరకూ పోలింగ్ శాతం ఎంతంటే..





కోల్‌కతా అన్వేషనేత్రం ప్రతినిధి

: బుధవారం పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో రెండో దశ పోలింగ్ జరుగుతోంది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు భారీ స్థాయిలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. దాంతో మధ్యాహ్నం ఒంటి గంటకే 61.11 శాతం పోలింగ్ నమోదైంది. హావ్‌డా ఉత్తర్‌లో 63.16 శాతం ఓటింగ్ రికార్డయింది. బారక్‌పుర్‌లో 61 శాతం మందికిపైగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. డైమండ్ హార్బర్, భవానీపుర్, సందేశ్‌ఖాలీ, దమ్‌దమ్‌లోనూ 50 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

# టీఆర్ఎస్ పేరుపైనే కవిత పార్టీ పెట్టడం హాస్యాస్పదం: కోమటిరెడ్డి

యాదాద్రి, అన్వేషనేత్రం ప్రతినిధి

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆర్ఎస్ పేరు మీదనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. కన్న తండ్రికే విలువ ఇవ్వని మనిషి.. ప్రజలకు 'అమ్మ' ఎలా అవుతుందని ప్రశ్నించారు. తన అన్న మీద ఉన్న కోపాన్ని తండ్రి మీద చూపడం తప్పన్నారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు.

### మంత్రి పదవిపై ...

మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.



# మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ చెప్పలేదు.. నేను అడగలేదు: కోదండరాం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ తనకు మంత్రి పదవి ఇస్తానని చెప్పలేదని.. తాను అడగలేదని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మేము ప్రభుత్వ పదవులు, నామినేటెడ్ పోస్టులు కావాలని అడుగుతున్నాం.



ఈసారి మా పార్టీ నేతలకు నామినేటెడ్ పోస్టులు ఇస్తారని నమ్ముతున్నాం' అని అన్నారు. 'గత ప్రభుత్వంలో ఎవరినైనా కలవాలంటే భయపడే పరిస్థితి ఉండేది. ఇంట్లోనే ఫోన్ పెట్టి, జాగ్రత్తగా రమ్మని చెప్పేవాళ్లు. భయం అంటే ఏంటో గత ప్రభుత్వం చూపించింది' అని విమర్శించారు. అమరుల స్ఫూర్తి యాత్రకు కూడా పర్మిషన్ ఇవ్వలేదని కోదండరాం గుర్తు చేశారు. ప్రజల నుంచి దూరంగా ఉంటే ఏ పార్టీ అయినా బతకదని, అందుకే కేసీఆర్ ఇప్పుడు బయటకు వస్తున్నారని అన్నారు. 'మేం సరిగ్గానే ఉన్నాం. ప్రజలే మారాలని కేసీఆర్ ఆలోచిస్తున్నారు' అని వ్యాఖ్యానించారు. కుటుంబ లోపాలను కవిత బయటపెడుతున్నారని అన్నారు. పార్టీ అంటే కుటుంబమే అని కవిత చెప్పకుండానే చెబుతున్నట్లు ఉందని అన్నారు. ఓట్లు, సీట్లు కావాలంటే పార్టీని వేరేలా నడపాలని.. తాము మార్పు కోసమే పార్టీని నడుపుతున్నామని స్పష్టం చేశారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా ఉండలేమని, ఈసారి కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. ముందు నుంచే నియోజకవర్గాలను ఎంచుకుని పని చేస్తామన్నారు. ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉండాలని కోరుకుంటున్నట్లు కోదండరాం తెలిపారు.

# హయత్ నగర్ లో ఉద్రిక్తత... అక్రమ కట్టడాలు కూల్చివేత

హైదరాబాద్:

రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంట్లూరులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కుంట్లూరులో ప్రజయ్ గుల్మొహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు కూల్చేశారు. ప్రజయ్ గుల్మొహార్ గ్రేటెడ్ కమిటీలో రోడ్డు కబ్జా చేశారంటూ బాధితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా అధికారులు



అక్కడికి చేరుకొని అక్రమ కట్టడాలను కూల్చివేస్తుండగా గ్రేటెడ్ కమ్యూనిటీ కాలనీవాసులు అడ్డుకున్నారు. ఎలాగైనా కూల్చి వేస్తామంటూ హైడ్రా అధికారులు భీష్మించుకొని కూర్చోవడంతో రెండు గంటల పాటు హై డ్రామా చోటుచేసుకుంది. పోలీసులు భారీగా చేరుకొని కాలనీ వాసులను బయటకు పంపించారు. వెంటనే హైడ్రా సిబ్బంది బుల్డోజర్లతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు.

# భక్తికొండగా - గోలనుకొండ - శ్రీ బీర్ల అయిలయ్య గారు

యాదాద్రి భువనగిరి జిల్లా గోలనుకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించిన నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన మరియు అభయ ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి బీర్ల అనిత గారు కూడా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, శ్రీ బీర్ల అయిలయ్య గారు మరియు వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ విగ్రహాలు మరియు అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించి, భక్తులకు దర్శనార్థం అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. గోలనుకొండ ను భక్తి కొండగా మార్చారన్నారు. ప్రజలలో ఐక్యత, శాంతి, సౌభ్రాతృత్వం పెరగాలంటే దేవాలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనంతరం, బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన అతిథి గృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ అతిథి గృహం గ్రామానికి వచ్చే భక్తులు, సందర్శకులకు సౌకర్యంగా ఉండేలా నిర్మించబడిందని తెలిపారు. గ్రామ అభివృద్ధికి బీర్ల ఫౌండేషన్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు బీర్ల ఫౌండేషన్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే మహిళలకు నిజమైన భద్రత -- డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యంగా 'ఈగల్ ఫోర్స్' యుద్ధం: చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి

రాష్ట్రంలో మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడటం మరియు చిన్నారులకు సురక్షితమైన




వాతావరణాన్ని అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వేళ్లూనుకున్న డ్రగ్స్ మహమ్మారిని అంతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు: నేరాలకు మూలం డ్రగ్స్: నేడు సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులలో 80 శాతానికి పైగా నేరాలు మత్తు పదార్థాలకు బానిసలైన వారి వల్లే జరుగుతున్నాయని, ఇది అత్యంత ఆందోళనకరమని ఆమె అన్నారు. కాంగ్రెస్ సర్కార్ యుద్ధం: మత్తు కోరల్లో చిక్కుకున్న యువతను రక్షించేందుకు మరియు డ్రగ్స్ నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో సహా పెకిలించేందుకు ముఖ్యమంత్రి గారు 'ఈగల్ ఫోర్స్' (ఙఖస్త్రశ్రీవ ఖీశీతీఛవ)ను రంగంలోకి దించారని, ఇది డ్రగ్స్ మాఫియాపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన యుద్ధమని తెలిపారు. కఠిన చర్యలు: మహిళల పట్ల వివక్ష చూపేవారికి లేదా అకృత్యాలకు పాల్పడేవారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో తావులేదని, నేరస్థులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.

అండగా కాంగ్రెస్: మహిళా శక్తిని గౌరవించే పార్టీగా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళా భద్రత, ఆర్థిక స్వావలంబన కోసం అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని ప్రతి సోదరి ధైర్యంగా తిరిగేలా చూడటమే మా ప్రభుత్వ లక్ష్యమని, డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి


టీపీసీసీ ఉపాధ్యక్షురాలు – మహిళా విభాగం

## తుంగతుర్తి శాసనసభ్యులు గౌ శ్రీ మందుల సామేలు గారి తేది: 30.04.2026 గురువారం నాటి పర్యటన కార్యక్రమాలు .





1. ఉదయం 10.30 గంటలకు మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోనీ మున్సిపల్ కార్యాలయం ,మోత్కూర్ యందు జరిగే మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.

2. ఉదయం 11:30 గంటలకు తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోనీ మున్సిపల్ కార్యాలయం ,తిరుమలగిరి యందు జరిగే కో - ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రత్యేక సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయమరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ చెవిటి వెంకన్న యాదవ్ గారితో కలిసి పాల్గొంటారు.









దేవరకొండ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల" భూమి పూజ ఆహ్వానం....


ముఖ్య అతిథులు:కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మంత్రివర్యులు
గుత్తా సుఖేందర్ రెడ్డి గారు శాసనమండలి చైర్మన్
నేనావత్ బాలునాయక్ శాసనసభ్యులు గారు
నేనావత్ దేవరన్ నాయక్
కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు





నేనావత్ దేవరన్ నాయక్



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# సంక్షోభంలో మొక్కజొన్న రైతు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నేడు మొక్కజొన్న రైతులు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారు. సేద్యపు ఖర్చులు పెరగడం, పండించిన పంటకు న్యాయమైన ధర లభించక మద్దతు ధర అలంకారప్రాయంగా మారడం, దళారుల దోపిడీకి గురై అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ప్రపంచంలో మొక్కజొన్నను అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశాలు అమెరికా, మెక్సికో, బ్రెజిల్, చైనాలు. అమెరికా 9 కోట్ల, 60 లక్షల ఎకరాల సాగుద్వారా 360 మిలియన్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి చేస్తూ మొదటి స్థానంలో ఉంది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో మొక్కజొన్న ఉత్పత్తి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నది. ప్రపంచ ఎగుమతుల్లో అమెరికా వాటానే 50%గా ఉంది. అమెరికా పాలకులు 1930 నుంచి మొక్కజొన్న ఉత్పత్తికి మద్దతు ఇస్తున్నారు. గత 20 సంవత్సరాల్లో సబ్సిడీ సగటు వార్షిక వ్యయం 47 లక్షల డాలర్లు. భారత రైతులకు కేవలం 282 డాలర్లు మాత్రమే సబ్సిడీ లభిస్తున్నది.



అమెరికాలో మొక్కజొన్న దిగుబడి హెక్టార్‌కు 11 టన్నులు కాగా, భారత్‌లో 2 టన్నుల 540 కిలోలు మాత్రమే. నేడు భారతదేశంలో 9.89 మిలియన్ల హెక్టార్ల మొక్కజొన్న సాగు ద్వారా ప్రపంచ విస్తీర్ణంలో 4వ స్థానంలో ఉంది.

ఉత్పత్తి 42.3 మిలియన్ టన్నులు. సగటు దిగుబడి ఎకరాకు 20 క్వింటాళ్లు. దిగుబడుల్లో చాలా వెనుకబడి ఉంది. అందుకు కారణం దేశ వాతావరణానికి అనుకూలమైన నాణ్యమైన విత్తనాలు దేశ రైతులకు అందకపోవడమే. ఆంధ్రప్రదేశ్‌లో 2025- 26 సంవత్సరం రబీ సీజన్‌లో 4.83లక్షల ఎకరాల్లో, తెలంగాణ లో 11 లక్షల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న సాగు చేశారు. దేశంలో మొక్కజొన్న సాగులో తెలంగాణ 5వ, ఆంధ్రప్రదేశ్ 7వ స్థానంలో ఉన్నాయి. ఎపి ఎకరా సేద్యపు ఖర్చు రూ. 35 నుండి రూ. 40 వేలు. కౌలు ఖర్చు మరో రూ. 15 వేలు. సగటు దిగుబడి ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్లు. తెలంగాణలో ఎకరా సేద్యపు ఖర్చు రూ. 35 నుండి రూ. 38 వేలు. కౌలు ఖర్చు మరో రూ. 12 వేలు. సగటు దిగుబడి 25 క్వింటాళ్లు. కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 2,400 రూపాయలు. కేంద్ర ప్రభుత్వ క్వింటా సాగు ఖర్చు 1,447 రూపాయలుగా నిర్ణయించి మద్దతు ధరను 2400గా ప్రకటించింది. వాస్తవ క్వింటాళ్ సేద్యపు ఖర్చు 2000 నుంచి 2,200 రూపాయలని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. దాని ప్రకారం 50% పెంచితే 3,100 గా మద్దతు ధర ప్రకటించాలి. ఎపి, తెలంగాణ రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వ కొనుగోళ్ల కేంద్రాలు లేకపోవడం వల్ల ప్రైవేట్ మార్కెట్లో లభిస్తున్న ధర రూ. 1600 నుంచి 1750 రూపాయలు మాత్రమే. ఫలితంగా రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా రాక నష్టపోతున్నాడు. రైతాంగం గిట్టుబాటు ధర లభించక నష్టపోయి అప్పుల పాలవుతుంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకునే చర్యలు తీసుకోవాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. వద్ద ఉన్న మొక్కజొన్నను కొనుగోళ్లు చేయకుండా 5 లక్షల టన్నుల మొక్కజొన్నను మోడీ ప్రభుత్వం అమెరికా నుండి దిగుమతి చేసుకుంటూ భారత రైతాంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టింది. అమెరికా మొక్కజొన్నను భారత్ దిగుమతి చేసుకోవాలని మోడీని ట్రంప్ బెదిరించడం, ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన చర్చల్లో మా మొక్కజొన్న కొనరా అని అమెరికా వాణిజ్య మంత్రి హౌ వార్ట్ లుట్నిక్ భారత ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, అందుకు తలొగ్గిన మోడీ ప్రభుత్వం మొక్కజొన్న దిగుమతిపై 15% గా ఉన్న సుంకాన్ని పూర్తిగా తొలగిండం భారత ప్రభుత్వంపై అమెరికా ఆధిపత్యానికి నిదర్శనం. త్వరలోనే భారత అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతాయని, ఒప్పందం కుదురుతుందని వార్తలు వస్తున్నాయి. ఒప్పందం జరిగితే భారత రైతాంగం తీవ్రంగా నష్టపోతారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి పంటల కొనుగోళ్ల బాధ్యత ఉంది. గిట్టుబాటు ధర పంటలకు లభించనప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం కూడా కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలి. అందుకు ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి. దాని ద్వారా పంటలు కొనుగోళ్లు చేయాలి. అలాంటి చర్యలు చంద్రబాబు ప్రభుత్వం చేపట్టలేదు. మరిన్ని కనుగొనండి రాష్ట్ర వార్తలు జిల్లా వారీగా మ్యాప్‌లు మన తెలంగాణ వైసిపి ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధికి రూ. 3 వేల కోట్లు కేటాయిస్తే, కూటమి ప్రభుత్వం రూ. 300 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ మొత్తంతో పంటల కొనుగోళ్ల ఎలా సాధ్యం. తాజాగా ఎపి వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు మొక్కజొన్నలను కొనలేమని చేతులు ఎత్తారు. కూటమి ప్రభుత్వ మొక్కజొన్న రైతులనే కాదు, ఏ పంట రైతులను ఆదుకోవటం లేదు. తెలంగాణ ప్రభుత్వం కూడా మొక్కజొన్న కొనుగోళ్లకు ముందుకు రావడం లేదు. ఫలితంగా రెండు రాష్ట్రాల రైతులకు కనీసం గిట్టుబాటు ధర లభించక నష్టపోయి తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. మొక్కజొన్న కొనుగోళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను నిరసిస్తూ, మద్దతు ధర చెల్లించి ప్రభుత్వ సంస్థలే రైతుల వద్ద ఉన్న మొక్కజొన్నను కొనుగోళ్లు చేయాలని, దళారుల, ప్రైవేట్ వ్యాపారుల దోపిడీని అరికట్టాలని, మొక్కజొన్న దిగుమతులను ఆపాలని ఉద్యమించడమే మొక్కజొన్న రైతుల నేటి తక్షణ కర్తవ్యం.

# అధిక సుంకాలతో భారత వృద్ధి తగ్గొచ్చు

## చైనా జిడిపి పెరగొచ్చు

## ప్రపంచ బ్యాంక్ అంచనా

**వాషింగ్టన్ :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక సుంకాలు భారత వృద్ధిని దెబ్బతీయొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. అధిక టారిఫ్‌లతో భారత ఎగుమతులు తగ్గొచ్చని.. దీంతో వచ్చే ఏడాది దక్షిణాసియా వృద్ధి రేటు మందగించవచ్చని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో భారత జిడిపి 6.5 శాతంగా ఉండొచ్చని.. వచ్చే ఏడాది 2026-27లో 6.3 శాతానికి తగ్గొచ్చని విశ్లేషించింది. భారత్ నుంచి చేసుకునే దిగుమతులపై ట్రంప్ 50 శాతం సుంకాలు విధించడంతో 50 బిలియన్ డాలర్ల విలువ చేసే ఉత్పత్తులపై ప్రభావం పడనుందని గుర్తు చేసింది. 2025-26లో దక్షిణాసియా వృద్ధి 6.6 శాతంగా ఉండొచ్చని.. తదుపరి 2026-27లో 5.8 శాతానికి తగ్గొచ్చని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. బలహీన ఎగుమతులతో భారత్, మాల్దీవులు, నేపాల్ విదేశీ మారకం ఒత్తిడికి గురి కావొచ్చని తెలిపింది.ఇదే సమయంలో చైనా జిడిపి మాత్రం పెరగొచ్చని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది. ప్రస్తుత 2025-26లో చైనా జిడిపి 4 శాతంగా ఉండొచ్చని ఏప్రిల్‌లో వేసిన అంచనాలను ఏకంగా 4.8 శాతానికి పెంచింది. అమెరికా టారిఫ్‌ల పెంపు ఉన్నప్పటికీ చైనాలో దేశీయ డిమాండ్ పెరగడమే ప్రధాన కారణమని పేర్కొంది. సుంకాల ప్రభావాన్ని తగ్గించేందుకు భారత ప్రభుత్వం వినియోగ వస్తువులు, ఆటోమొబైల్స్‌పై పన్ను తగ్గింపులను ప్రకటించినప్పటికీ, అలాగే మౌలిక సదుపాయాల వ్యయాన్ని పెంచుతోన్నట్లు ప్రకటించినప్పటికీ



ప్రపంచ బ్యాంక్ భారత జిడిపి అంచనాలకు కోత పెట్టడం విశేషం. కరోనా తర్వాత రికవరీ ఊపు తగ్గడం, కొత్త వాణిజ్య అడ్డంకులతో దక్షిణాసియా వృద్ధి మందగిస్తుందని ప్రపంచ బ్యాంక్ పేర్కొంది.

# వేసవిలో భారత ఎగుమతులకు దెబ్బే

## అమెరికాతో డీల్ కుదరకపోతే కష్టమే


## 50 శాతం సుంకాలు చాలా భారమే

## నీతి అయోగ్ సిఇఒ సుబ్రమణ్యం వెల్లడి

**న్యూఢిల్లీ :**

భారత్, అమెరికా మధ్య త్వరలో వాణిజ్య ఒప్పందం కుదరకపోతే వచ్చే వేసవి కాలంలో దేశీయ ఎగుమతులు భారీగా ప్రభావితం కావొచ్చని నీతి ఆయోగ్ సిఇఒ సుబ్రమణ్యం అన్నారు. వచ్చే నవంబర్ నాటికి ఒప్పందం కుదిరితే అంతరాయాలు తప్పవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. "రెండు దేశాలూ వాణిజ్య ఒప్పందం కోసం కట్టుబడి ఉన్నాయి. గత నెలలో చర్చలు జరిగాయి. రెండు వైపులా ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయి." అని సుబ్రమణ్యం అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన 'ట్రేడ్ వాచ్ క్వార్టర్లీ' రిపోర్ట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ.. క్రిస్మస్ వరకు ఎగుమతులపై ప్రభావం ఉండకపోవచ్చని అశాభావం వ్యక్తం చేశారు. కానీ వాణిజ్య ఒప్పందం జరగకపోతే వేసవి కాలంలో సమస్యలు తలెత్తవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు.

మనం క్లిష్ట సమస్యలో ఉన్నామన్నారు. 50 శాతం సుంకాలు చాలా భారమన్నారు. నవంబర్ నాటికి ఒప్పందం జరిగితే అంతరాయాలు ఉండకపోవచ్చన్నారు. భారత్, అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రస్తుతం అమెరికా విధించిన 50 శాతం సుంకాలను తొలగించడంపై దృష్టి సారించాయన్నారు. భారత్ తన వాణిజ్య లోటును నిర్వహించుకునే స్థాయిలో ఉన్నప్పటికీ.. అసమతుల్యంగా ఉందని అన్నారు. భారత్ తన సుంకాలు, సుంకేతర అడ్డంకులను తగ్గించాలని పేర్కొన్నారు. విదేశాల కోసం మార్కెట్‌లను తెరవడం ద్వారా తయారీ రంగంలో పోటీతత్వాన్ని పెంచాలన్నారు. భారత్ ఏ రంగాన్ని రక్షించకూడదని తన భావన అని అన్నారు. చైనాతో సహా ఆసియా దేశాలకు విక్రయించడానికి భారత్ పోటీతత్వంతో ఉండాలన్నారు. చైనా నుంచి పెట్టుబడులపై నిషేధాన్ని ఎత్తివేయడం గురించి అడిగిన ప్రశ్నకు సుబ్రమణ్యం సమాధానం ఇస్తూ.. చైనా భారత్‌కు దిగుమతుల విషయంలో ప్రధాన సరఫరాదారుగా ఉందని ఆయన చెప్పారు. 15 ట్రిలియన్ డాలర్ల చైనా ఆర్థిక వ్యవస్థను విస్మరించలేమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వాలు కొత్త తయారీ విధానం క్లస్టర్‌లు, ప్రపంచ స్థాయి ఇకోసిస్టమ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తయారీని వైవిధ్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రైలు టికెట్ ప్రయాణ తేదీని మార్చుకోవచ్చు

**ఇంటర్నెట్:**

రైలు టికెట్ తేదీ మార్పుపై భారత రైల్వే నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుడు తన ప్రయాణ తేదీని మార్చడానికి అవకాశం లేదు. అలా చేయాలంటే టికెట్ ను రద్దు చేసుకొని, కొత్త టికెట్ తీసుకోవాల్సిందే. ప్రస్తుత నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 48 నుంచి 12 గంటల ముందు బుకింగ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే ఛార్జీల నుంచి 25 తగ్గించి, మిగిలిన డబ్బు రీఫండ్ చేస్తారు. 12 గంటల నుంచి 4 గంటల ముందు ఛార్జ్ మరింత పెరుగుతుంది. రిజర్వేషన్ చార్ట్ వచ్చిన తర్వాత ఎలాంటి డబ్బు తిరిగి చెల్లించబడదు. ఇది ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత రైల్వే రైల్ టికెట్ తేదీ మార్పు చేసుకునే అవకాశం కల్పించనుంది. కొత్త విధానం జనవరి నుంచి అమలులోకి రాబోతున్నది. జనవరి నుంచి, ప్రయాణికులు తమకు కన్ఫామ్ అయిన రైలు టికెట్ ప్రయాణ తేదీని ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో మార్చుకోవచ్చని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. అయితే, మార్చుకోవాల్సిన తేదీలో సీట్లు ఖాళీగా ఉంటేనే మార్పు సాధ్యపడుతుంది. కొత్త టికెట్ ధర ఎక్కువైతే, ఆ వ్యత్యాసాన్ని ప్రయాణికుడు భరించాల్సిందే.

# బంగారం ..రూ.1.30 లక్షలు ఒకే రోజు రూ.9,700 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్క పూటలోనే రూ.9,700 పెరిగి.. మధ్యతరగతి ప్రజలు కూడా కొనలేని స్థాయికి ఎగిసింది. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.9,700 ప్రియమై సరికొత్త రికార్డ్ స్థాయి రూ.1,30,300కు చేరింది. అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పడిపోవడానికి తోడు భౌగోళిక ఆందోళనలు, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేపథ్యంలో బంగారం సురక్షిత పెట్టుబడిగా పరిగణించడంతో ఈ లోహం ధర పెరుగుతోందని బులియన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆలిండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర రూ.1,20,600 వద్ద ముగిసింది. సోమవారం స్థానిక బులియన్ మార్కెట్లో 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.2,700 పెరిగి రూ.1,22,700 (అన్ని పన్నులతో సహా) రికార్డు స్థాయిని తాకింది. గత మార్కెట్ సెషన్‌లో ఇది రూ. 1,20,000 వద్ద ముగిసింది. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడం బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ వర్గాలు తెలిపాయి.




హైదరాబాద్‌ను 'గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ హబ్'గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల(జీసీసీ)ను కేవలం 'బ్యాక్ ఆఫీస్' ఆపరేషన్లకే పరిమితం కాకుండా... స్ట్రాటెజిక్ ఇన్నోవేషన్స్, హై వాల్యూ ప్రొడక్టివిటీకి కేంద్రాలైన గ్లోబల్ వాల్యూ సెంటర్లు(జీవీసీ)గా మార్చేలా కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నామని మంత్రి అన్నారు. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ 'హైనెకెన్'(ఎజు×చీజుఖజుచీ) నానక్ రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ లో 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' పేరిట 76వేల చ. అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన జీసీసీని ఈరోజు ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'హైనెకెన్' లాంటి దిగ్గజ సంస్థలు హైదరాబాద్‌ను ఎంచుకోవడం ఇక్కడి ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, రెడీ టూ కొలాబరేట్, రాష్ట్ర ప్రభుత్వ ప్రగతిశీల విధానాలకు, పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమన్నారు. హైదరాబాద్ ను కేవలం ఐటీ డెస్టినేషన్‌గా కాకుండా, ప్రపంచ శ్రేణి వ్యాపార పరిష్కారాలకూ చిరునామాగా మారుతోందని మంత్రి అన్నారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజాల మొదలు... మ్యానుఫ్యాక్చరింగ్, కన్స్యూమర్ గూడ్స్ కంపెనీల వరకు తమ వ్యూహాత్మక కేంద్రాల ఏర్పాటు కోసం హైదరాబాద్‌నే మొదటి ప్రాధాన్యతగా ఎంచుకుంటున్నాయని అన్నారు. ఆ జాబితాలో 150 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన 'హైనెకెన్' కూడా చేరడం వల్ల ప్రపంచ పటంలో 'తెలంగాణ బ్రాండ్' మరింత విశ్వవ్యాప్తం అవుతుందన్నారు. తెలంగాణను కేవలం ఒక ఉత్పాదక కేంద్రంగానే కాకుండా, గ్లోబల్ నాలెడ్జ్ ఎకానమీలో కీలక భాగస్వామిగా నిలబెట్టాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. తాజాగా ప్రారంభమైన 'హైనెకెన్' జీసీసీ... ఫైనాన్స్, డిజిటల్, టెక్నాలజీ, అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ సర్వీసులను అందించే ఒక స్ట్రాటజిక్ సెంటర్ గా పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం 300 మందికి పైగా నిపుణులకు ఇక్కడ ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1600కు చేరుకుంటుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు, 'హైనెకెన్' ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్/సీఎఫ్ వో హెరాల్డ్ వాన్ డెన్ బ్రోక్, చీఫ్ పీపుల్ ఆఫీసర్ యోలాండా తలామో, చీఫ్ డిజిటల్ అండ్ టెక్నాలజీ ఆఫీసర్ రోనాల్డ్ డెన్ ఎల్జెన్, హేనెకెన్ బిజినెస్ సర్వీసెస్ సీనియర్ డైరెక్టర్ ఆకోస్ మగ్యారీ, యూబీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వివేక్ గుప్తా, చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ గరీమా సింగ్ తదితరులు పాల్గొన్నారు.




ఈ రోజు 29-04-2026 బుధవారం, తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మిద్దెల జితేందర్ గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ నాంపల్లి ఎక్సభిషన్ గ్రౌండ్స్ లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సమర్థ సేవాదళ్ కాంగ్రెస్ ట్రైనింగ్ క్యాంపు వద్దకు వచ్చి తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ శ్రేనులకు శుభాకాంక్షలు తేలిపిన ఎక్సజ్ అండ్ హో?భ్రిషన్ మరియు టూరిజం శాఖ మంత్రివర్యులు శ్రీయుత గౌరవనీయులు జూపల్లి కృష్ణా రావు గారిని మర్యాదపూర్వకంగా సన్మాణించిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం.






## నల్లగొండ టౌన్

నల్లగొండలో నిర్వహించిన రాజా బహద్దూర్ వెంకటరామారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి లిశ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సశానమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డీ ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు..ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. రెడ్డి సామాజిక వర్గంలో కూడా ఎంతో మంది కటిక పేదవారు ఉన్నారని,వారిని ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు..ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న పేద రెడ్డి విద్యార్థులు ఉన్నత చదువులు మరియు టెక్నికల్ కోర్సుల్లో రాణించేలా సొసైటీ ఆర్థిక సహకారం అందించాలని సూచించారు రెడ్డీ లందరు ధనికులు కాదని,సమాన్య నిరుపేద కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేస్తూ వారి నందరిని ఆదుకునే బాధ్యత మన మందరి పై ఉన్నది అంతే కాకుండా పదవులు చేపట్టిన వారు కూడ బాధ్యతగా పని చేయాలని కోరారు..అలాగే నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని,దానికి కావలిసిన నిధులు సమకూర్చి బడుగు బలహీన వర్గాల కు అన్ని మతాల వారికీ ఇతర వర్గాల పేదలకు ఎల్లవేళలా అండగా ఉంటామని మంత్రి గారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో నల్లగొండ కార్పొరేషన్ చైర్మెన్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డీ సొసైటీ నాయకులు అనేకమంది పాల్గొన్నారు





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా, అనుముల 12వ వార్డులో నిర్వహిస్తున్న శానిటైజేషన్, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు, చెట్ల తొలగింపు కార్యక్రమాలను హాలియా మున్సిపాలిటీ చైర్మన్ గౌరవ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశాలని తెలిపారు. కాలుష్యాన్ని తగ్గించడం, వ్యాధులు రాకుండా నివారించడం కోసం ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు, సిబ్బందికి సూచనలు అందించారు..ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ యడవెల్లి మేరీ రంజిత్ గారు మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.. ప్రజల సహకారంతోనే స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించవచ్చని చైర్మన్ గారు తెలిపారు.



ఆలేరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి గారు ఎండల తీవ్రత ధ్వష్టి ఉంచుకొని ప్రజల దాహర్తి తీర్చడం కోసం ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు వారి సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత గారు. ముఖ్యఅతిథిగా ప్రారంభించారు







నల్లగొండ టౌన్:-

2025-26 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రత్యేకంగా అభినందించారు..పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో ఇద్దరు ప్రతిభావంతులైన విద్యార్థినులకు మంత్రి గారు తన సొంత ఖర్చులతో ఆర్థిక సహాయం అందజేశారు..నారాయణ జూనియర్ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ,రాష్ట్ర స్థాయిలో 996 మార్కులు సాధించిన అమనగంటి సింధు ప్రతిభను గుర్తించిన మంత్రి గారు,ఆమెకు 50 వేల రూపాయల




ఆర్థిక సాయాన్ని అందజేశారు..ఇంటర్ ఫలితాల్లో 989 మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందిన అలుగుబెల్లి నేహాకు కూడా మంత్రి గారు 50 వేల రూపాయల నగదును ప్రోత్సాహకంగా అందజేశారు..ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ,విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు..కేవలం ఈ ఆర్థిక సాయంతోనే కాకుండా,వారి ఉన్నత చదువుల విషయంలోనూ భవిష్యత్తులో పూర్తి అండగా ఉంటానని విద్యార్థులకు మరియు వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు..ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా సమాజానికి మేలు జరుగుతుందని,ప్రభుత్వం మరియు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ విద్యార్థుల వెంటే ఉంటామని ఆయన పేర్కొన్నారు..









# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన నారాయణ స్కూల్ విద్యార్థులు

### నారాయణ స్కూల్ ఎజిఎం రమేష్ రెడ్డి



సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :29 (అన్వేషనేత్రం): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నారాయణ స్కూల్ విద్యార్థి సాయి శ్రోణిత్ రెడ్డి 592 మార్కులతో రాష్ట్రంలో 6 వ ర్యాంక్ సాధించారని నారాయణ స్కూల్ ఏజిఎం రమేష్ రెడ్డి తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ స్కూల్ నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరైన 86 మంది విద్యార్థులలో 80 మంది 500 కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. 7 గురు విద్యార్థులు 580 కి పైగా మార్కులు సాధించారని, 45 మంది విద్యార్థులు 550 కు పైగా మార్కులు సాధించారని, సగటున 543 మార్కులు సాదించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పలత, శ్వేత, డీన్ నాగరాజు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# ఫలితాలలో స్టేట్ 2 మార్క్ లతో 'జయ' ప్రభంజనం

### కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ



**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్: 29 (అన్వేషనేత్రం):**

రాజ-2026 ఫలితాలలో జయ పాఠశాల విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించారని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్స్ జ్యోతి జిల్లా పద్మ అన్నారు. బుధవారం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో డి. రిత్విక స్టేట్ 2 మార్క్ 596 సాధించడంతో పాటు 11 మంది విద్యార్థులు 590 పైన మార్కులు సాధించారు. 11 మంది 590 పైన, , 61 మంది 580 ఆ పైన, 143 మంది 570 ఆ పైన, 238 మంది 560 ఆపైన, 330 మంది 550 ఆపైన, 586 మంది 500 ఆపైన మార్కులతో పాటు హాజరైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు విద్యార్థులు 500 ఆ పైన మార్కులు సాధించారని కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.

**పాఠశాలనుండి 590 ఆపైన సాధించిన విద్యార్థులు**

దాసరి రిత్విక -596, బోడ ప్రసన్న-595, కట్ట దేవి ప్రియా-594, పోతుగంటి శ్రీశ్వాస-594, బుడిగ సాన్విక- 593, తిప్పణ శ్రీజ రెడ్డి- 593, కైరోజు హేమంత్ సాయి-592, భురెడ్డి హర్షిత-591, కక్కిరేని ప్రజ్వల- 591, నిమ్మల వైశాలి- 591, తోవిటి సహస్ర- 591తో పాటు స్కూల్ అందరూ విద్యార్థులు సగటు మార్కులు 540 సాధించారు. ప్రతిభను కనబరచిన విద్యారినీ విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని మరియు సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు అభినందించారు.



**హైదరాబాద్ :-**

డీజీపీ బి. శివధర్ రెడ్డి గారు రేపు అనగా 30.04.2026న పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ సేవలో, రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణలో శివధర్ రెడ్డి గారు అందించిన సేవలను ఈ సందర్భంగా వీరేశం గారు కొనియాడారు. ఆయన రిటైర్డ్ జీవితం సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా కొనసాగాలని ఆకాంక్షించారు.





**హైదరాబాద్ :-**

బండ్లగూడ లో జరిగిన పుట్ట వెంకటేశ్వర్లు కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.,మన్సూరాబాద్ లో జరిగిన నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదగోని కొండయ్య కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు

# వద్ద కెటిఆర్, హరీష్ రావు వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ వేముల వీరేశం గారు ఖండించారు




**హైదరాబాద్ :- అన్వేషనేత్రం ప్రతినిధి**

హరీష్ రావు మీడియా దృష్టిలో పడటం కోసమే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి బహిరంగ లేఖ రాశారని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 6300 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ధాన్యాన్ని ప్రభుత్వం సేకరిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 7,70,053 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, కనీస మద్దతు ధర కింద రైతులకు రూ. 322.86 కోట్లు చెల్లించామని వెల్లడించారు. అలాగే మొక్కజొన్న 3,46,121 మెట్రిక్ టన్నులు, శనగలు 30,220 మెట్రిక్ టన్నులు, సన్‌ఫ్లవర్ 3,492 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని పేర్కొన్నారు.ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని హరీష్ రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అబద్ధాలు చెప్పి రైతులను గందరగోళపరచడమే ఆయన ఉద్దేశమని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మా నల్గొండ జిల్లా మర్రిగూడెంలో రైతులకు ధాన్యం డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందిపెట్టారని, కానీ ప్రస్తుత ప్రభుత్వంలో పారదర్శకంగా కొనుగోళ్లు జరిపి మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ హయాంలో 6676 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ఆనాడు "వరి వేస్తే ఉరి" అన్నది వారి ప్రభుత్వమేనని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో కేవలం ఒక రైతుబంధు ఇచ్చి అద్భుతం చేశామని చెప్పుకుంటున్నారని, ఒకవైపు రైతుబంధు ఇస్తున్నా... మరోవైపు రైతు ఆత్మహత్యలు ఎందుకు ఆగలేదో హరీష్ రావు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.గాడి తప్పిన వ్యవస్థను, అప్పులపాలైన రాష్ట్రాన్ని చక్కదిద్దేందుకు ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అధికారం ఇచ్చారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టర్లకు, ప్రభుత్వ ఉద్యోగులకు పెట్టిన బకాయిలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారుఫోన్ ట్యాపింగ్ అంశంపై స్పందిస్తూ, అప్పటి డీజీపీ ప్రభాకర్ రావే విచారణలో ట్యాపింగ్ చేసినట్లు ఒప్పుకున్నారని, ఇప్పుడు ట్యాపింగ్ తమ మెడకు చుట్టుకుంటుందనే భయంతో హరీష్ రావు డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. సొంత అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని కవిత స్పష్టంగా చెప్పిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. తప్పుడు మాటలు మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులను ప్రజలు గమనిస్తున్నారని, బాధ్యతాయుత ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సూచనలు ఇస్తే ప్రభుత్వం స్వీకరిస్తుందని, కానీ కేటీఆర్, హరీష్ రావు మాత్రం మీడియాలో కనిపించడం కోసమే నిత్యం డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు...








**నకిరేకల్ నియోజకవర్గం :-**

ప్రజాగాయని ఉద్దీపన ఫౌండేషన్ వైస్ చైర్మన్ శ్రీమతి వేముల పుష్పక్క గారు రామన్నపేటలో జరిగిన మూడు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.రామన్నపేట పట్టణానికి చెందిన బైరబోయిన లక్ష్మణ్ గారి కుమార్తె వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన పున్న వేణు గారి కుమార్తె వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. రామన్నపేట మండల కేంద్రానికి చెందిన మేకల పాపయ్య గారి కుమార్తె వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.




హైదరాబాద్ :-
మే 1వ తేదీన చిట్యాల పట్టణంలోని శ్రీ బాల లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానంలో జరుగనున్న కల్యాణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వారి కల్యాణ మహోత్సవం విజయవంతంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్లు భూభారతిపై ప్రత్యేక సమీక్ష




క్షేత్రస్థాయి అమలుపై మంత్రి పొంగులేటి గారు ప్రత్యేక రివ్యూ
ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతిపై ప్రత్యేక దృష్టి
భూభారతి అమలులో సమస్యల పరిష్కారానికి కృషి
ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో ప్రారంభం
మీ...గుడిపాటి లక్ష్మీ నర్సింహా
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల



# అత్యాధునిక చికిత్సతో లివర్ క్యాన్సర్ రోగికి కొత్త జీవితం

## మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో విజయవంతమైన చికిత్స.

**నల్లగొండ,అన్వేషనేత్రం,ఏప్రిల్ 25:**

హెపటోసెల్యులార్ కార్సినోమా (ఎజజ), సాధారణంగా లివర్ క్యాన్సర్గా పిలవబడే ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది, వేగంగా ప్రగతిచెందే క్యాన్సర్లలో ఒకటి. ఇది సాధారణంగా క్రానిక్ లివర్ డిసీజ్ (జూణ) ఉన్నవారిలో అభివృద్ధి చెందుతుంది. హెపటైటిస్, ఫ్యాటీ లివర్, మద్యం సేవనం వల్ల కలిగే లివర్ నష్టం, సిరోసిస్ వంటి కారణాల వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. లివర్ క్యాన్సర్లో ప్రధాన సమస్య ఏమిటంటే, ఇది ప్రారంభ దశల్లో పెద్దగా లక్షణాలు చూపించదు. బరువు తగ్గడం,ఆకలి తగ్గడం, అలసట, కడుపులో నొప్పి లేదా వాపు, పసుపు వంటి లక్షణాలు కనిపించే సమయానికి వ్యాధి ఇప్పటికే ముందడుగు వేసి ఉంటుంది. దీంతో చాలా కేసులు అలస్యంగా గుర్తించబడుతూ, చికిత్స క్లిష్టంగా మారుతుంది. హై రిస్క్ వ్యక్తుల్లో క్రమం తప్పకుండా స్క్రీనింగ్, సమయానుకూల పరీక్షలు, ట్యూమర్ మార్కర్ టెస్టులు చేయడం ద్వారా వ్యాధిని తొందరగా గుర్తించడం సాధ్యమవుతుంది. సరైన సమయంలో గుర్తించి చికిత్స చేయకపోతే, లివర్ ఫెయిల్యూర్, వ్యాధి వ్యాప్తి, ప్రాణాపాయం వంటి తీవ్రమైన సమస్యలు తలెత్త ప్రమాదం ఉంది. అయితే, ఆధునిక వైద్య సాంకేతికతతో ట్రాన్స్ ఆర్టీరియల్ కీమోఎంటోలైజేషన్ (ూజజు) వంటి మినిమల్ ఇన్వేసివ్ చికిత్సలు, మల్టీడిసిప్లినరీ వైద్య సేవలతో క్లిష్టమైన కేసుల్లో కూడా మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో, లివర్ క్యాన్సర్ తో బాధపడుతున్న 60 ఏళ్ల పురుష రోగికి మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అత్యాధునిక మినిమల్ ఇన్వేసివ్ చికిత్స ద్వారా




విజయవంతంగా చికిత్స అందించారు. ఈ రోగి క్రానిక్ లివర్ డిసీజ్, టైప్-2 డయాబెటిస్, హైపర్టెన్షన్ వంటి సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడు. వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి,టార్గెటెడ్ థెరపీ అయిన ూజజు చేయాలని నిర్ణయించారు.

అత్యాధునిక ఇంటర్వెన్షనల్ చికిత్స

డా. రోహిత్ రెడ్డి ఎల్ (కన్సల్టెంట్ మెడికల్ అంకాలజిస్ట్) పర్యవేక్షణలో, డా. సంకేత్ కులకర్ణి (కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్) నేతృత్వంలో 16/04/2024 ూజజు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు.

ట్యూమర్ కు రక్తాన్ని అందించే రక్తనాళాలను గుర్తించి సూపర్-సెలెక్టివ్ క్యాథెటరైజేషన్

కీమోథెరపీ (డాక్సోరుబిసిన్)ను నేరుగా ట్యూమర్లోకి పంపించడం

ట్యూమర్ కు రక్త సరఫరాను అడ్డుకునే ఎంబోలైజేషన్

ఈ విధానం ద్వారా ఆరోగ్యకరమైన లివర్ కణజాలానికి నష్టం లేకుండా ట్యూమర్ ని నియంత్రించారు. ఈ కేసు యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక క్యాన్సర్ చికిత్సా విధానాలు, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ నైపుణ్యం, సమగ్ర మల్టీడిసిప్లినరీ వైద్య సేవలకు నిదర్శనంగా నిలిచిందని యాజమాన్యం పేర్కొంది. క్లిష్టమైన లివర్ క్యాన్సర్ కేసులను కూడా తక్కువ చొరబాటు విధానాలతో సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం ఆసుపత్రి ప్రత్యేకతగా వారు తెలిపారు.

అత్యాధునిక చిత్రీకరణ సదుపాయాలు, అత్యున్నత ప్రమాణాల కాధ్యాబ్, ఆధునిక ఐసీయూ పర్యవేక్షణ వ్యవస్థలు, అనుభవజ్ఞులైన నిపుణుల బృందం సమన్వయంతో ఈ క్లిష్ట కేసును విజయవంతంగా నిర్వహించగలిగామని వెల్లడించారు. రోగికి సరైన నిర్ధారణ నుంచి లక్షిత చికిత్స వరకు ప్రతి దశలో నిపుణుల సమగ్ర పర్యవేక్షణ కీలక పాత్ర ఏషించిందని పేర్కొన్నారు. మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ శ్రీ గోరుకంటే పవన్, యూనిట్ హెడ్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి, అసిసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, యశోదా ఆసుపత్రులు అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, సమగ్ర చికిత్స విధానాలతో క్లిష్టమైన క్యాన్సర్ కేసులను విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. సమయానికి సరైన నిర్ధారణ, ఆధునిక చికిత్సా విధానాలు, వైద్య బృందాల సమన్వయం ద్వారా రోగులకు మెరుగైన జీవన నాణ్యతను అందించడం తమ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా అత్యుత్తమ వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని వారు స్పష్టం చేశారు.

మరిన్ని వివరాలకోసం సంప్రదించాల్సిన నెంబర్లు - ఎ. వాసుకిరణ్ రెడ్డి -9705771230 / 99499 98378

# పోలీస్ సేవలో ఆదర్శం -- ఎస్.ఐ సైదులు గారికి ఘన వీడ్కోలు

పదవివిరమణ పొందుతున్న ఎస్.ఐను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్..







**నల్లగొండ టౌన్, అన్వేషనేత్రం, ఏప్రిల్ 29:**

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 36 సంవత్సరాలు పాటు నిబద్ధతతో విధులు నిర్వహించి పదవివిరమణ పొందుతున్న ఎస్.ఐ సైదులు గారిని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు శాలువా కప్పి,ఆయన సేవలను కొనియాడారుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,"ఎస్.ఐ సైదులు గారు పోలీస్ శాఖలో 36 సంవత్సరాల పాటు నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో విధులు నిర్వర్తించారని అన్నారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన చేసిన సేవలు పోలీస్ శాఖకు ఆదర్శప్రాయంగా నిలిచాయని,తన విధుల పట్ల అంకితభావం, సహచరులతో సత్సంబంధాలు, ప్రజలతో స్నేహపూర్వక వ్యవహారం ఆయన ప్రత్యేకత" అని పేర్కొన్నారు. అలాగే,"పదవివిరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే, సేవాభావానికి కాదు. పోలీస్ కుటుంబంలో భాగంగా మీరు ఎప్పటికీ మా కుటుంబ సభ్యుడే. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు వచ్చినా మా దృష్టికి తీసుకువస్తే పోలీస్ శాఖ తరపున పూర్తి సహాయం అందిస్తాము" అని హామీ ఇచ్చారు. పదవివిరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని జిల్లా ఎస్పీ గారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఆర్ఐ సంతోష్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జయరాజు మరియు సిబ్బంది పాల్గొని, పదవివిరమణ పొందిన ఎస్.ఐ సైదులు గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మా నారాయణ నల్గొండ బ్రాంచ్ విద్యార్థులు

**నల్లగొండ టౌన్, అన్వేషనేత్రం,ఏప్రిల్ 29:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మా నారాయణ నల్గొండ బ్రాంచ్ విద్యార్థులు ఆమనగంటి సింధు, అలుగుబెల్లి నేహా రెడ్డి నీ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు , నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి గారు సన్మానించారు. తక్షణమే కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు సింధుకి 50000, అలుగుబెల్లి నేహా రెడ్డికి 50000 రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసినారు. భవిష్యత్తులో విద్యకు అవసరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.

జీజుజు మెయిన్స్ 2026లో ూ×= ర్యాంక్స్ సాధించిన మా విద్యార్థులు:

ఎ. అఖిల్ 480వ ర్యాంక్

వై. రామ్ చరణ్ 528వ ర్యాంక్

ఎ. శ్రీవల్లి 3442వ ర్యాంక్

వీణ. హుసైఫ్ 11,816వ ర్యాంక్

వి. అంజనీ దేవి శ్రీ ప్రసాద్ 16,809వ ర్యాంక్

టాప్ 30,000 లోపు 15 ర్యాంకులు సాధించబడ్డాయి.

ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ కే శ్రీనివాస్ రెడ్డి గారు , ఏజీఎం జే వెంకట్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ ఎన్ శేఖర్ రెడ్డి గారు, ఏవో చంద్రమోహన్ రెడ్డి మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా.. కలెక్టర్ తేజస్ నంద్ లాల్


**సూర్యాపేట జిల్లా న్యూస్ ఏప్రిల్ :29 (అన్వేషనేత్రం ):**

జిల్లాలోని ప్రతి నివాస ప్రాంతంలో ప్రజల అవసరాలకు సరిపడా సమృద్ధిగా తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు. ప్రస్తుత వేసవిలో ఎక్కడ కూడా దాహార్తి సమస్య తలెత్తకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీఓలు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏ.ఈలు, ఎం.పీ.ఓ లు ఇతర అధికారులతో కలెక్టర్ మంచినీటి సరఫరా స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా నీటి సరఫరా పరిస్థితి గురించి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, చేపట్టాల్సి ఉన్న మరమ్మతులు తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు మూడు నెలలు ఎంతో కీలకమైనందున, నీటి సరఫరా విషయంలో ఏ దశలోనూ నిర్లక్ష్యానికి తావులేకుండా అప్రమత్తతతో వ్యవహరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి కొరత ఏర్పడకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ, అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా మరమ్మతులు చేపట్టే విషయాన్ని ప్రజలకు సైతం ముందుగానే తెలియజేస్తే వారు తగిన విధంగా సన్నద్ధం అవుతారని సూచించారు. బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని, చేతి పంపులకు ఫ్లషింగ్ చేయించాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పట్టణాలలో తాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరును పక్కాగా పర్యవేక్షణ జరపాలని, తాను కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని, ఎక్కడైనా నిర్లక్ష్యానికి తావిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు. మారుమూల నివాస ప్రాంతాలకు సైతం రక్షిత మంచి నీటిని అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి సిఇఓ శిరీష, మిషన్ భగీరథ ఈ.ఈ అరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ శ్రీనివాసరావు, డీపీఓ యాదగిరి, అడిషనల్ డీఆర్డీఓ ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎఇఇ, ఎపిఓ, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.









RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక


# ఆట



# ధోనీ అభిమానులకు శుభవార్త

టీమిండియా మాజీ కెప్టెన్, సీఎస్కే దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ అభిమానులకు ఓ శుభవార్త అందింది. ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభం నుంచి గాయం కారణంగా మైదానానికి దూరంగా ఉన్న ఎంఎస్ ధోనీ.. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరగబోయే మ్యాచ్ కోసం జట్టు సభ్యులతో కలిసి హైదరాబాద్ చేరుకున్నాడు. సీఎస్కే తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో ఎంఎస్ ధోనీ టీమ్ బస్సులో ప్రయాణిస్తున్న వీడియోను పోస్ట్ చేయడంతో ఈ రాత్రి మ్యాచ్‌లో 'తలా' బరిలోకి దిగుతాడా లేదా అనే ఉత్కంఠ నెలకొంది.చీలమండ గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ఎంఎస్ ధోనీ కోలుకోవడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుందని గతంలో ఫ్రాంచైజీ పేర్కొంది. ప్రస్తుతం ఆ గడువు ముగియడం, జట్టుతో కలిసి ఆయన హైదరాబాద్‌కు ప్రయాణించడంతో అభిమానుల్లో ఆశలు చిగురించాయి. అయితే మైదానంలో ధోనీ ప్రాక్టీస్ సెషన్లను గమనిస్తే ఆయన ఇంకా పూర్తి స్థాయిలో ఫిట్‌నెస్ సాధించలేదని తెలుస్తోంది.తాజా సమాచారం ప్రకారం.. ఎంఎస్ ధోనీ నెట్స్‌లో కేవలం లైట్ ప్రాక్టీస్ మాత్రమే చేస్తున్నాడు. ధోనీ ఇంకా పూర్తి బలంతో బ్యాటింగ్ చేయడం లేదని.. కేవలం త్రో-డౌన్లను మాత్రమే ఎదుర్కొంటున్నాడని తెలుస్తోంది. అలాగే కీపింగ్ ప్రాక్టీస్ కూడా ఇంకా మొదలుపెట్టలేదని సమాచారం. గత మ్యాచ్‌లకు జట్టుతో ప్రయాణించని ధోనీ.. ఈ సారి హైదరాబాద్‌కు రావడం సానుకూల అంశమే అయినప్పటికీ.. ఆయన నేరుగా తుది జట్టులోకి వస్తాడా అన్నది సందిగ్ధంగానే ఉంది.ఐపీఎల్ చరిత్రలో 278 మ్యాచ్‌లు ఆడి 5,439 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఆరో స్థానంలో ఉన్న ఎంఎస్ ధోనీ.. సీఎస్కేకు వెన్నెముక వంటి వాడు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్.. తమ సొంత మైదానంలో గెలవాలని పట్టుదలతో ఉంది. మరోవైపు వరుస విజయాల జోరు మీదున్న చెన్నై.. ధోనీ రాకతో మరింత ఉత్సాహంగా ఉంది. మరి 44 ఏళ్ల ఈ గ్రేట్ ఫినిషర్ ఉప్పల్ స్టేడియంలో మెరుపులు మెరిపిస్తారో లేదో మరికొద్ది గంటల్లో తేలిపోనుంది.





# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ!?

ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరఫున పరుగుల విధ్వంసం సృష్టిస్తున్న 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ త్వరలోనే టీమిండియా జెర్సీని ధరించబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం.. జూన్‌లో జరగనున్న భారత ఐర్లాండ్ పర్యటనకు వైభవ్ సూర్యవంశీ ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ పర్యటనలో వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం చేస్తే.. భారత జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించనున్నాడు. సెలెక్టర్లు ఇప్పటికే వైభవ్ సూర్యవంశీ పేరును షార్ట్‌లిస్ట్ చేసినట్లు బీసీసీఐ వర్గాలు ధ్రువీకరించాయి. భారత్, ఐర్లాండ్ జట్ల మధ్య జరగనున్న రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ భాగం కానున్నాడు. ఈ మ్యాచ్‌లు జూన్ 26, 28 తేదీలలో బెల్ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ మైదానంలో జరగనున్నాయి. ఇంగ్లాండ్ పర్యటనకు ముందే ఈ సిరీస్ నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో వైభవ్ చూపుతున్న అసాధారణ ప్రతిభను గుర్తించిన సెలెక్టర్లు, అతనికి అంతర్జాతీయ స్థాయిలో అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఆడిన 12 మ్యాచ్‌ల్లో 37.66 సగటుతో 452 పరుగులు చేశాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 228.28గా ఉండటం గమనార్హం.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# జూన్ 25న పెద్ది విడుదల ఖాయం

రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' చిత్రం విడుదలపై క్లారిటీ వచ్చింది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఫైనల్‌గా జూన్ 25న విడుదల కానుందని రెండ్రోజులుగా వార్తలు హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే! అయితే దీనిపై దర్శకుడు సాన బుచ్చిబాబు క్లారిటీ ఇచ్చారు. ధనుష్ హీరోగా నటించిన 'కర' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. అక్కడ 'పెద్ది రిలీజ్ ఎప్పుడు అని అభిమానులు గోల చేయగా బుచ్చి విడుదల తేదిని ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ 25 సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. దీంతో అభిమానులు కాస్త ఊరట చెందారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో క్రీడా నేపథ్యంలో సాగే చిత్రమిది. ఇందులో చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన రెండు పాటలు దుమ్ము లేపేశాయి. త్వరలో ఓ డ్యూయెట్ రానుంది. ఆ తర్వాత శ్రుతీహాసన్, రామ్‌చరణ్‌పై చిత్రీకరిస్తున్న ప్రత్యేక గీతాన్ని విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. షూటింగ్ ఆలస్య, పోస్ట్ ప్రొడక్షన్ పనులు సమయం సరిపోకపోవడం వల్ల విడుదల వాయిదా పడిన సంగతి తెలిసిందే.



# ఎంఎస్ సుబ్బలక్ష్మి బయోపిక్ సాయిపల్లవి కాదు కాదు...రుక్మిణీ వసంత్

జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి రూపొందించబోతున్న సంగీత సామ్రాజ్ఞి ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో సాయిపల్లవి నటించబోతోందనే వార్త కొంతకాలంగా మీడియాలో చక్కర్లు కొడుతోంది. అలానే ఆమె పేరుతో పాటు నయనతార పేరు కూడా ఆ మధ్య వినిపించింది. అలా మరో ఇద్దరు ముగ్గురి పేర్లనూ ఎమ్మెస్ సుబ్బులక్ష్మి పాత్రతో ముడి పెట్టి కొందరు ప్రచారం చేశారు. అయితే ఫైనల్‌గా సాయిపల్లవి దగ్గరే అది ఆగింది. కానీ ఇప్పుడు ఆ పాత్ర సాయి పల్లవి చేజారి... రుక్మిణీ వసంత్ ను చేరిందని వార్తలు వస్తున్నాయి. సాయిపల్లవికి ఈ పాత్ర చేయాలనే కోరిక బలంగా ఉన్నా... ఇప్పటికే ఆమె కమిట్ అయిన సినిమాల కారణంగా డేట్స్ అడ్జస్ట్ చేయలేక ఈ పాత్రను వదిలేసుకుందని అంటున్నారు. ఇదిలా ఉంటే... పలు కన్నడ, తెలుగు సినిమాలతో ఇప్పటికే దక్షిణాది సినీ అభిమానుల గుండెల్లో చోటు దక్కించుకున్న రుక్మిణి వసంత్ ఎమ్మెస్ సుబ్బులక్ష్మి బయోపిక్‌లో నటిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి.



# ధనుష్‌తో మరోమారు వెంకీ అట్లూరి జత

**తమిళ నటుడు ధనుష్‌తో 'సార్' సినిమా తీసి విజయం అందుకున్నారు తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య బంధం బలపడింది. ధనుష్ నటించిన ఏ సినిమా తెలుగులో విడుదలైనా వెంకీ అట్లూరి ప్రమోషన్స్‌లో భాగమవుతున్నారు. 'సార్' కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. ఈ రూమర్స్ నిజమేనని స్పష్టమైంది. హైదరాబాద్‌లో జరిగిన 'కర' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెంకీ అట్లూరి గెస్ట్‌గా హాజరయ్యారు.**

ఈ సందర్భంగా ధనుష్ వెంకీని ఉద్దేశించి మాట్లాడుతూ 'చివరి నిమిషంలో పిలిచినా వచ్చినందుకు థ్యాంక్స్. మీరు నాకు బ్రదర్‌లాంటివారు. 'సార్' లాంటి మంచి చిత్రాన్ని నాకు ఇచ్చారు. 'సార్' తర్వాత మీరో కథ నెరేట్ చేసి.. అదృశ్యమయ్యారు. ఆ కథను సంపూర్ణంగా తీసుకురండి. సినిమా చేయడానికి నేను రెడీగా ఉన్నా. మీ సక్సెస్‌కు చాలా ఆనందిస్తున్నా. మీ గత చిత్రం 'లక్కీ భాస్కర్' చాలా నచ్చింది. మీ రాబోయే సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' కు కూడా శుభాకాంక్షలు' అని అన్నారు. ధనుష్ నటించిన 'కర' సినిమా ఈ నెల 30న విడుదల కానుంది.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434